

ఈ పంటలో ప్రతి రైతు తమ పంటలను నమోదు చేయాలి : ఏవో సురేష్

విశాలాంధ్ర - జలుమూరు : రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన ఈ పంటలో ప్రతి రైతు తమ పంటలను ఈ ఖరీఫ్లో నమోదు చేసుకోవాలని జలుమూరు వ్యవసాయ అధికారి సురేష్ తెలిపారు. నమోదు చేసుకున్నందువలన ప్రభుత్వం నుండి రాయితీలు మరియు ధాన్యం విక్రయించిన సమయంలో మద్దతు ధర పొందడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. పకృతి వైపరీత్యాలు సంభవించి నప్పుడు పెట్టుబడి రాయితీ ఇన్సూరెన్స్ పొందడానికి ఉపయోగ పడుతుందని, ప్రతి కౌలు రైతు కౌలు కార్డు పొంది ఈ పంటలో వాళ్ళ యొక్క పంట నమోదు చేసుకోవడం వలన ఇన్ని ప్రయోజనాలు రైతుకు కలుగుతాయని ఏవో సురేష్ అన్నారు.

ప్రతి ఇంటిపైనా మువ్వన్నెల జెండా రెప రెపలాడాలి : కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఆజాది కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. జాతీయ సమైక్యతను చాటి చెప్పేలా ప్రతి పౌరుడు తన ఇంటి పైన మువ్వన్నెల జెండాను ఎగుర వేయాలని కోరారు. బుధవారం కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని అనంతరం మాట్లాడారు. క్యాంపు కార్యాలయంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలపై జిల్లా టూరిజం అధికారి నారాయణరావుతో కలిసి అధికారులకు పలు సూచనలు జారీ చేసారు. అన్ని పాఠశాలల్లో పిల్లలతో ప్రతిజ్ఞ చేయించి జాతీయ జెండాలను చేత పట్టి రాలీలు నిర్వహించాలని, వాటి ఫోటోలను తీసి హర్ ఘర్ తిరంగా వెబ్సైటు నందు అప్లోడ్ చేయాలనీ జిల్లా విద్యా శాఖాధికారి కి సూచించారు. పంచాయతి రాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి పంచాయతిలో జాతీయ సమైక్యత పై పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ పోటీల కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మైనర్ పంచాయతికి రూ.10 వేలు చొప్పున, మేజర్ పంచాయతికి రూ.25 వేలు చొప్పున నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. డ్వాక్రా మహిళలతో కూడా పెద్ద ఎత్తున జెండాలను చేత పట్టి గ్రామాల్లో రాలీలను నిర్వహించాలని డి.ఆర్.డి.ఏ పి.డి. కల్యాణ చక్రవర్తికి సూచించారు. మండల ప్రధాన కేంద్రాల్లో, అన్ని ఇంజనీరింగ్ కళాశాలల్లో సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరు సెల్ఫీ దిగి ఫోటో ను వెబ్సైటు నందు అప్లోడ్ చేయాలనీ మండల అధికారులకు, కళాశాలల యాజమాన్యాలకు తెలిపారు. అదే విధంగా మున్సిపాలిటీలలో, బస్సు స్టాండ్లలో, రైల్వే స్టేషన్ వద్ద ప్రాముఖ్యత ఉన్న కూడళ్ళ లో సేల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేయాలనీ, ఫోటోలు దిగి అప్లోడ్ చేసేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. స్వాతంత్ర్య సమర యోధుల కుటుంభ సభ్యులను, మాజీ సైనికులను ఉదయం పోలీస్ బారెక్ష్ నందు మంత్రిగారి చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం జరిగే అట్ హెూం కార్యక్రమానికి జిల్లాకు చెందిన ప్రముఖులను ఆహ్వానించి దేశ భక్తి గీతాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎటు చూసినా దేశ భక్తిని పెంపొందించే కార్యక్రమాలు జరగాలని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

క్యాన్సర్ వ్యాధి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలి : శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రజల ప్రాణాలను కబళిస్తున్న మహమ్మారి క్యాన్సర్ వ్యాధిని అరికట్టాలన్న ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చే బాధ్యత ప్రయివేటు మెడికల్ ప్రాక్టీషనర్స్‌పై ఉందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని స్థానిక ఏడు రోడ్ల కూడలిలో ఉన్న ప్రెస్‌క్లబ్‌లో కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, జెమ్స్ ఆసుపత్రి ఆధ్వ ర్యంలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సును బుధ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని తొలిదశలో గుర్తిస్తే ఈ వ్యాధి బారి నుంచి బయట పడవచ్చునని తెలిపారు. కానీ ఈ వ్యాధిపై ప్రజలకు అవగాహన లేకపోవడం వలన నాలుగో దశలో గుర్తిస్తున్నారని అప్పటికే తీవ్రనష్టం వాటిల్లుతోందన్నారు. క్యాన్సర్ అనే పదం వింటే చాలు ఒక రకమైన ఆందోళన మనలో కలుగుతుందని ఇది ప్రాణాలు తీసే అత్యంత ప్రమాదకరమైన వ్యాధి అని చాలా మంది భావిస్తున్నారని తెలిపారు. క్యానర్స్ ఉన్న చాలా మంది ఒకానొక సమయంలో బాగా బరువు తగ్గిపోతుంటారని చెప్పారు. ఐదు లేదా అంతకంటే ఎక్కువ కేజీలు బరువు తగ్గిపోవడాన్ని క్యాన్సర్ తొలి సంకేతంగా చూడొచ్చునని పేర్కొన్నారు. పాంక్రియాస్, కడుపు, ఊపిరితిత్తుల క్యాన్సర్, అన్నవాహిక క్యాన్సర్ వచ్చినప్పుడు ఇలా జరుగుతూ ఉంటుందని వివరించారు. క్యాన్సర్ వచ్చిన రోగుల్లో జ్వరమనేది సాధారణ లక్షణమని, క్యాన్సర్ పుట్టిన దగ్గ నుంచి ఇతర అవయాలకు, శరీర భాగాలకు వ్యాప్తి చెందేటప్పుడు జ్వరం వస్తూ ఉంటుందని స్పష్టం చేశారు. విపరీతంగా దగ్గు రావడం కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు సంకేతమని పేర్కొన్నారు. ప్రయివేటు మెడికల్ ప్రాక్టీషనర్స్ ప్రతీ వీధిలోనూ, సందులోనూ ఉంటారు కాబట్టి ప్రజలకు అవగాహన కల్పించి క్యాన్సర్స్ నిర్మూలనకు పాటుపడాలన్నారు. మీకందించే సర్టిఫికెట్ కోర్సుకు సంబంధించి 70 శాతం పూర్తయిందని 30 శాతం మిగిలి ఉందని గతంలో మీరు చెప్పిన మాట గుర్తు ఉందని చెప్పారు. సీఎం చంద్రబాబునాయుడు హామీ మేరకు శతశాతం పూర్తి చేసి మీకు సర్టిఫికేట్లు అంద జేసా_మన్నారు. ప్రభుత్వ పరంగా మీ డిమాండ్లు తీర్చేందుకు తాను హామీనిస్తున్నారని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. అనంతరం ఏడురోడ్ల కూడలి వద్ద క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వండాన సిమ్మన్న, కార్యదర్శి నక్క లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు ఆదినారాయణ, కోశాధికారి కె జనార్ధన, జాయింట్ సెక్రటరీ సీహెచ్ రాము, సీనియర్ మెంబర్ డోల వాసు, అప్పలరాజు, ముసలి నాయుడు, కె.మోహనరావు, రాజారావు, జెమ్స్ వైద్యులు బమ్మిడి సందీప్, ఎం.వెంకటరమణ, నందన రవీంద్ర, పాల్గొన్నారు.

ఘనంగా హర్ ఘర్ తీరంగ్ కార్యక్రమం

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ పరిధిలో ఉన్న ప్రజ్ఞ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా హర్ ఘర్ తీరంగ్ కార్యక్రమం నిర్వహించారు. కాశీబుగ్గ ప్రజ్ఞ కళాశాల నుండి పాత బస్టాండ్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహానికి కళాశాల డైరెక్టర్ ఎవీకే శాస్త్రీ పువ్వుల మాల వేసి నివాళులు అర్పించారు.అంతకు ముందు మూడు రోడ్ల జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌లు నారాయణ, ఖగేష్, ఈశ్వరవు విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ జెండాతో ర్యాలీ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : అజాది కా అమృత మహోత్సవంలో భాగంగా, సంతబొమ్మాళి మండలము చిన్నతుంగాం గ్రామ సచివాలయం పరిధిలో 50 అడుగుల భారత జాతీయ పతాకంతో విద్యార్థులు, గ్రామ పెద్దలు, పంచాయతి సెక్రటరీ భారీ ర్యాలీ నిర్వహించారు. 50 అడుగుల త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శిస్తూ జై భారత్, జై హింద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిమ్మ గోవిందరావు, ఉప సర్పంచ్ ఆర్ ప్రసాదరావు, పెద్దలు డి.అచ్యుతరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మండల పంచాయతి సెక్రటరీలు సంఘము అధ్యక్షుడు, తుంగామ్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు దుంపల శ్రీనివాసరావు, జి.విజయ్‌కుమార్ వర్మ, కెబి.శ్రీను రామదాస్, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

అందరికీ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర - హిరమండలం : సమరయోధుల పోరాట బలం అమర వీరుల త్యాగఫలం.. బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయం. మన స్వాతంత్ర్య దినోత్సవం సామ్రాజ్యవాదుల సంకెళ్ళు తెంచుకుని భరతజాతి విముక్తి పొందిన చరిత్రాత్మకమైనరోజు స్వాతంత్ర దినోత్సవరోజు అని అన్నారు. ఈ సందర్భంగా మీ అందరికీ మన స్ఫూర్తిగా నా శుభాకాంక్షలు. మన అందరికీ ఇది అత్యంత వైభవో పేతమైన, శుభప్రదమైన సందర్భమన్నారు. పిల్లలు యువజనులు వయోవృద్ధులు, నగరాల్లో గ్రామాల్లో, దేశంలో ప్రతి చోటా, ఈ స్వేచ్ఛా ఉత్సవాన్ని జరుపుకునేందుకు ఉత్తేజంతో సన్నద్ధ మవుతుంటే నాకు ఎంతో ఆనందం, గర్వం కలుగుతున్నాయన్నారు. భారత సంస్కృతి శోభాయమానం... మంచికి నివాసం మన దేశం శాంతి దీని సందేశం. సహనమే సంస్కారం అహింసా పథమే మనమార్గం... త్యాగధనుల త్యాగంతో సూర్యునిగా వెలుగొందుతున్న దేశం మన భారతదేశం అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలుఅని రెడ్డి శాంతి గురువారం తెలియజేశారు.

పెద్దలంబ కిడ్నీ బాధిత వ్యాధిగ్రస్తులును పరిశీలించిన అడిషనల్ డిఎంహెచ్వో శ్రీకాంత్

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం బొంతు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్దలంబ గ్రామంలో కిడ్నీ బాధిత వ్యాధిగ్రస్తులను జిల్లా అదనపు వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ బుధ వారం పరిశీలించారు. గ్రామంలో సుమారు 20 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు వారిలో ఇద్దరికి చేయాల్సి చికిత్స జరుగుతున్నట్లు తెలుసుకున్నారు. కిడ్నీ వ్యాధికి గల కారణాలను అన్వేషిస్తున్నట్లు డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. మొత్తం 900 జనాభాకు మరికొద్దిరి రోజులోనే కిడ్నీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని శ్రీకాంత్ తెలిపారు. ఆయనతో పాటు డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాన సురేష్ కుమార్, వైద్యాధికారిని డాక్టర్ సుస్మిత ఆరోగ్య విస్తరణ అధికారి బెన్ని బాబు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన మామిడి గోవిందరావు

విశాలాంధ్ర - హిరమండలం : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని బుధవారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యులు మామిడి గోవిందరావు కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలను మంత్రి తో చర్చించిన ఎమ్మెల్యే పాతపట్నం నియోజక వర్గం అభివృద్ధికి సహకరించాలని, అలాగే నిరుపేద రైతుల అభ్యున్నతికి అన్ని విధాలా సహకరించాలని కోరారు. అదేవిధంగా మంత్రిగా మొదటి సారి నియోజకవర్గ పర్యటనకు విచ్చేయాలని ఆహ్వానం పలకగా సానుకూలంగా స్పందిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి, ప్రభుత్వము నుండి, తన నుండి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

గ్రామాల వారీ సదస్సుల నిర్వహణకు ప్రణాళిక : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. రెవెన్యూ యంత్రాంగం మొత్తం సమాయత్తం కావాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహమ్మద్ ఖాన్, ఎస్పి కె.వి మహేశ్వర రెడ్డి తో కలసి సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ముందస్తు ఏర్పాట్లపై కన్వర్జెన్సీ సమావేశంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 45 రోజుల పాటు రెవెన్యూ సదస్సుల నిర్వహణలో భాగంగా ఏ గ్రామంలో సదస్సులు నిర్వహిస్తామనే అంశంపై తగు ప్రణాళికను పకడ్బందీగా సిద్ధం చేయా లన్నారు. ప్రధానంగా మ్యూటేషన్, వెబ్ ల్యాండ్‌లో కరక్షన్‌లు, 1బి, దారి సమస్య, భూ తగాదాలు ఎక్కువగా ఉంటాయని, ఇలాంటి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సదస్సులను నిర్వహిస్తున్నదని, ఇందుకు అవసరమైన రికార్డులను అధికారులు సిద్ధం చేసుకోవాలన్నారు. 22ఏ, ఫ్రీ హెూల్డ్ భూములకు సంబంధించి అన్ని విషయాలను పరిశీలించి అందుకు సంబంధించి రికార్డులను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి తహశీల్దార్ ప్రాథమికంగా వారి పరిధిలో ఏ రెవెన్యూ గ్రామంలో ఎక్కువ సమస్యలు వచ్చే అంశం పై ఒక నిర్ధారణకు వచ్చేందుకు గత 6 నెలల నుండి వచ్చిన అర్జీలను పరిశీలించాలని, రెవెన్యూ సదస్సుల నిర్వహణలో మొదటి ప్రాధాన్యతగా ఆ గ్రామాలలో సదస్సులు నిర్వహించడం ద్వారా ఒత్తిడి తగ్గుతుందని, తీసుకున్న అర్జీలపై 45 రోజుల అనంతరం మరో 45 రోజులలో సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టి మండల బృందం సమర్థవంతంగా పని చేయాలన్నారు. సదస్సుల్లో మండల సర్వేయర్, దేవాదాయ, వక్ఫ్ బోర్డు, రిజిస్ట్రేషన్, అటవీ శాఖల అధికారులు పాల్గొంటారని, ప్రతి మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియామకంతో పాటు ఆర్.డి.ఓలు వారి డివిజన్ పరిధిలో మండలాలలో జరుగు సదస్సుల నిర్వహణను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని తెలిపారు. సదస్సుల నిర్వహణకు ముందుగానే వి.ఆర్.ఓ.లు, వి.ఆర్.ఏలు, రెవెన్యూ సిబ్బందితో తహశీల్దార్లు ముందస్తు సమావేశం నిర్వహించ ుకుని, సదస్సుల నిర్వహణపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. త్వరలోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని, కలెక్టర్ తెలిపారు. సమావేశంలో శాసన సభ్యులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల అందజేసిన సూచనలు పరిశీలించడం జరిగిందని, పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు. సమావేశంలో శ్రీకాకుళం, నరస న్నపేట, ఎచ్చర్ల, శాసన సభ్యులు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, ఎన్ ఈశ్వరరావు మాట్లాడితూ గ్రామాల్లో రెవిన్యూ భూ తగాదాలు ఎక్కువగా ఉన్నాయని వాటి పరిష్కారానికి గ్రామానికి వెళ్లి రెవిన్యూ సదస్సు నిర్వహించి పరిష్కారం చూపడం ఒక శుభ పరిణామం అన్నారు. సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పి.యం.జె.బాబు, గోవిందరావు, బిర్లంగి ఉమా మహేశ్వరరావు, రౌతు శంకర రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు, టెక్కలి, పలాస రెవిన్యూ డివిజనల్ అధికారి సుదర్శన్ దొర, భరత్ నాయక్, మండల తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీప పంతులు సంతాప సభ

విశాలాంధ్ర - టెక్కలి : తొలితరం జర్నలిస్ట్ పీప పంతులు సోమవారం మృతి చెందిన విషయం అందరికీ విదితమే. ఈ సందర్భంగా పీప పంతులు సంతాప సభను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కూన సుదర్శన్ ఆధ్వర్యంలో స్థానిక ఆదిత్య కల్యాణ మండపంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ కనితి కిరణ్ కుమార్, డిసిసి కిసాన్ సెల్ అధ్యక్షుడు కోత మధుసూదన్, సిపిఎం నాయకులు సంబూరు షణ్ముఖరావు, బిజెపి మండల అధ్యక్షుడు గున మీనాకుమార్, బిజెపి కిసాన్ సెల్ రాష్ట్ర కో-కన్వీనర్ ఎస్ లక్ష్మీ నారాయణ, సీనియర్ పాత్రికేయులు సహచరులు బొడ్డేపల్లి మోహన్‌రావు, సంపత్‌రావు విశ్వనాథం హాజరయ్యారు. అనంతరం, ఆయన చిత్రాపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా జర్నలిస్ట్ రంగంలో మచ్చలేని వ్యక్తిగా పేరు పొందారని కొనియాడారు. ఆయన సేవలు ఎప్పటికీ మరవ లేమని అన్నారు. ఒకపక్క పాత్రికేయ వృత్తిని కొనసాగిస్తూ టెక్కలిలో ఆర్ఎంపి వైద్యుడు గా రక్త పరీక్షలు జరిపి ల్యాబ్ ఏర్పాటు చేసి ప్రజలకు ఎన్నో సేవలు అందించారని అలాంటి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులతో పాటు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పద్మలోచన, ఉపాధ్యక్షుడు సుంకు గోపీనాథ్, కోశాధికారి కొల్లి శీను, సీనియర్ పాత్రికేయులు, టెక్కలి ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన సివిల్ జడ్జి రోషిణి

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం సారవకోట కేజీబీవీ పాఠశాలను బుధ వారం ఆకస్మిక తనిఖీ నిర్వహించిన పాతపట్నం జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోషిని పాఠశాలలో మెనూ ను స్వయంగా స్వీకరించారు. పిల్లలకు నిత్యం ఏర్పాటు చేసే భోజన కాయ గూరలను పరిశీ లించారు. పాఠశాల బాలికలకు ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు. పాఠశాలకు ఎటువంటి వసతి ఇతర విషయాలపై ప్రిన్సిపాల్ అరుణ నాయుడుని అడిగి తెలుసుకున్నారు. బాలికలతో వసతి భోజనం ఏర్పాట్లపై క్షుణ్ణంగా తెలుసు కున్నారు. బాలికలు విద్యారంగంలో ముందు నిలవాలని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సదుపాయాలను వినియోగించుకుని మంచి మార్గంలో నడవాలని ఆమె సూచించారు.

రాజకీయలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే మామిడి

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరు ఎంపీడీవో సమావేశ భవనంలో ఎంపీపీ సవర సావిత్రమ్మ, అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు మండల నాయకులు, అధికారులు పుష్పగుచ్చం ఇచ్చి ఘనస్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే అన్ని శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించి సభ్యుల ప్రశ్నలకు, సమస్యలకు ప్రభుత్వం తరుపున సమాధానాలు ఇచ్చారు అలాగే గత ప్రభుత్వ హయాంలో నిలిచిన పనులపై శాఖల వారిగా ప్రణాళికలు సిద్ధం చేస్తే దశలవారిగా అభివృద్ధి చేస్తామని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు, పారిశుధ్యంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్ రహదారుల నిర్మాణం, మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు ఇక నుంచి జరిగే మండల సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలనని తెలిపారు కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసి వరప్రసాద్ రావు, ఎంపీడీఓ యం.పావని, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. కాగా అంతక ముందు తొలిసారిగా కొత్తూరు మండల సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే మామిడికి ఎంపీపీ పాలక మండలి శాలువా కప్పి, పుష్ప గుచ్ఛన్ని ఇచ్చి సన్మానం చేసింది.

పేదలకు నాణ్యమైన భోజనం అందించాలి : ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - పలాస : పేదలకు మూడు పూటలు భోజనం పెట్టి ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నారని, శుక్రవారం ఉదయం పలాసలో అన్నా క్యాంటీన్ ప్రారంభం చేయడం జరుగుతుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.బుధవారం కాశీబుగ్గ బస్టాండ్ ఆవరణలో ప్రారంభానికి సిద్ధం చేసిన అన్నా క్యాంటీన్ ఆమె టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు. పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశారా లేదా, ఎమైనా చేయాల్సి ఉందా తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రారంభానికి అన్నా క్యాంటీన్ సుందరంగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకులు అన్నా క్యాంటీను విస్మరించారని, పేదల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం తూట్లు పొడిచిందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి నాగేంద్ర కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, టంకాల రవిశంకర్ గుప్తా, కొరికాన శంకర్, సాసుమాన చంద్రమౌళి, మల్లా శ్రీనివాసరావు, జోగ మల్లి, కొత్త సత్యం, మున్సిపల్ డీఈ కనకరాజు, ఎఇ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

జీడి కార్మికుల సంఘ నాయకులకు సన్మానం

విశాలాంధ్ర - పలాస : జీడి కార్మికులు, రైస్ మిల్లు లేబర్ యూనియన్ నూతన అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి, కార్యదర్శి సానా ఈశ్వరరావు, కోశాధికారి కోనారి రాములను బుధవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి వజ్జ బాబురావు మాట్లాడుతూ జీడి కార్మికుల సంఘంకు ఎంతో చరిత్ర ఉందని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కొత్త నాయకత్వం కృషి చేయాలని అన్నారు. సన్మానించిన వారిలో టీడీపీ నాయకులు సాసుమాన చంద్రమౌళి, కొరికాన శంకర్, యవ్వరి మోహనరావు, జగదీష్ పండా, దాస్, దేవుడు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు ఎంపీడీవోగా పావని

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరు మండల ఎంపీడీవో గా ముదుగు పావని బాధ్యతలు స్వీక రించారు. ఈమె మొదట ఇక్కడే పని చేసి ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విజయ నగరం జిల్లాలోని మెరక ముడిదాం మండ లానికి బదిలీ అయ్యి ఎన్నికల అనంతరం మళ్ళీ కొత్తూరు మండలానికి బదిలీ జరిగింది. ఇప్పటి వరకు ఎంపీడీవోగా ఇక్కడ బాధ్యతలు నిర్వహిం చిన త్రివిక్రమ రావుకు బదిలీ జరిగి ఎన్నికల ముందు ఆయన పనిచేసిన విశాఖపట్నం జిల్లాకి బదిలీపై వెళ్ళిపోయారు.

నివగాంలో టీడీపీ విజియోత్సవ ర్యాలీ



విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరు మండలం నివగాం గ్రామంలో జరిగిన తెలుగుదేశం పార్టీ విజయోత్సవ సంబరాలులో ముఖ్య అతిథిగా శాసన సభ్యులు మామిడి గోవిందరావుగారు పాల్గొన్నారు. గ్రామస్తులు మంగళ హరతులతో ఎమ్మెల్యే ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమస్యలు గ్రామస్తులను అడిగి తెలుసుకుని త్వరలో సమస్యలు పై చర్యలు తీసుకుంటానని. ఎమ్మెల్యే మామిడి హామీ ఇచ్చారు.

స్వాతంత్ర దినోత్సవాన్ని స్వాగతం పలుకుతూ జెబిటి పాఠశాలలో రంగవల్లి

విశాలాంధ్ర - జలుమూరు : గురువారం జరిగే 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను స్వాగతం పలుకుతూ సారవకోట మండలం అవలింగి జెబిటి పాఠశాల ఆవరణలో వేసిన రంగవల్లి ముగ్గులు చూపరులకు ఆకట్టు కున్నాయి. స్వాతంత్రం విలువలు స్వాతంత్ర సంపాదన కోసం త్యాగధనులు చేసిన పలు విషయాలు పాఠశాల వ్యవస్థాపకులు జోగు మహంతి మోహన్ గాంధీ విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

అడిషనల్ డీఎంహెచ్వో తాడేల శ్రీకాంత్



విశాలాంధ్ర - జలుమూరు : ప్రస్తుత వాతావరణంలో మార్పు వచ్చినందున గ్రామస్థాయిలో వైద్య సిబ్బంది ప్రజలకు అందు బాటులో ఉంటూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళం జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ తాడేల శ్రీకాంత్ వైద్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. మండల కేంద్రం సారవకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని పలు సూచనలు అందజేశారు. అనేక వ్యాధులు గ్రామస్థాయిలో ప్రబలే పరిస్థితి ఉందని దీనిపై దృష్టి సారించి ముందు జాగ్రత్తగా తాగునీరు బావుల్లో క్లోరినేషన్ చేయించాలని మండల కేంద్రంలో వైద్యాధికారి గ్రామ స్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్స్ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయనతో పాటు డిప్యూటీ పార్లమెంటులో అధికారి వాన సురేష్ కుమార్, వైద్యాధికారిని సౌమ్య సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి పాలనలో రైతే రాజు : ఎమ్మెల్యే గొండు శంకర్



విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులకు సాగు నీరందక, పండించిన పంటకు గిట్టు బాటు ధర లేక, ధాన్యం కొనుగోలు చేయక రైతులను పూర్తిగా అప్పుల ఊబిలో నెట్టిందని, కూటమి ప్రభుత్వ పాలనలో రైతే రాజు అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని అంపోలు పంచాయతీ లింగావలస లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద వంశధార కుడికాలువలోకి నీటిని బుధవారం విడిచి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వంశధార కుడికాలువ ద్వారా సాగునీటిని సకాలంలో అందజేయక పోవడంతో రైతులు నానా అవస్థలు పడ్డారని తెలిపారు. కాలువల్లో పూడికలు, గుర్రపుడెక్క మూలంగా సాగునీటి ప్రవాహానికి అడ్డంకిగా నిలిచిందన్నారు. మరోవైపు కాలువలకు షట్టర్లు లేవు. కొన్నిచోట్ల షట్టర్లు పాడైపోయాయి. కనీసం కాలువల్లో గుర్రపుడెక్కను సైతం తొలగించలేదని చెప్పారు. గత పాలకుల, అధికారుల అనాలోచిత నిర్ణయాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కాలువల్లో పూడికతీత పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టామన్నారు. రైతులకు ఖరీఫ్ పంటలను వంశధార కుడికాలువ ద్వారా సకాలంలో నీరందించి వారి ముఖాల్లో ఆనందం నింపామన్నారు. అలాగే రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ రైతులు పండించిన ధాన్యం, ఇతర పంటలకు మద్దతు ధర కల్పిస్తామని, కౌలు రైతులు, రైతు కూలీలకు న్యాయం చేస్తామని చెప్పారు. ఈయనతో పాటు నీటిపారుదల శాఖ అధికారులు, టీడీపీ నాయుకలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
శ్రీకాకుళం
గురువారం 15, ఆగస్టు 2024

శ్రీముఖలింగం దర్శించిన మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులనాయుడు

విశాలాంధ్ర - జలుమూరు : ప్రముఖ పుణ్యక్షేత్రం జలుమూరు మండలం శ్రీముఖలింగం లో కొలువైయున్న మధుకేశ్వర స్వామిని ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు బుధవారం సాయంత్రం దర్శించారు. అనంతరం ఇక్కడి నుండి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఉన్నత పాఠశాల సిబ్బందిని కలుసుకున్నారు. గత రెండు పర్యాయములు ఉత్తర ఆంధ్ర ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించిన ఘనత గాదిదేనని ఉపాధ్యాయుల అభినందించారు. ఆయనతోపాటు జిల్లా మండల పిఆర్టియు అధ్యక్షులు తంగి మురళి, ఇప్పిలి వేణుగోపాలరావు, చల్ల దుర్గాప్రసాద్ పలువురు పాల్గొన్నారు.

త్వరితగతిన రోడ్డు నిర్మాణం చేపట్టాలి

విశాలాంధ్ర - పలాస : కాశీబుగ్గ గాంధీ నగర్ రోడ్డులో త్వరితగతిన రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. బుధవారం కాశీబుగ్గ గాంధీ నగర్ రోడ్డులో మున్సిపల్ అధికారులు తొలగించిన ఆక్రమణ స్థలాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొలగించిన ఆక్రమణ స్థలంలో సిమెంట్ రోడ్డు నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్ధం చేసి నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ఆ స్థలంలో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఆమెతో పాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, కొరికాన శంకర్, సాసుమాన చంద్రమౌళి, జోగ మల్లి, మల్లా శ్రీనివాసరావు, చంద్రశేఖర్ త్యాడి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోగా లక్ష్మీబాయి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - టెక్కలి : టెక్కలి నూతన ఎంపీడీవోగా చింతాడ లక్ష్మీబాయి బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో విజయనగరం జిల్లాకు బదిలీపై వెళ్లిన ఆమె తాజాగా బదిలీలలో ఎంపీడీవో లకు కేటాయించిన స్థానాలలో టెక్కలిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఆమెను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

కురిసిన వర్షంతో
కార్యాలయ ఆవరణలు బురదమయం

విశాలాంధ్ర - జలుమూరు : బుధవారం కురిసిన వర్షంతో మండల కేంద్రం సారవకోటలో పలు కార్యాలయాలు బురద మయంగా మారాయి. గురువారం జరగబోయే స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకొనుటకు ఆరాటం పడుతున్న అధికారులకు వర్షం కాస్త ఆటంకం కలిగించింది. స్వతంత్ర దినోత్సవం జరుపుకొనుటకు అధికారులు ఆలోచన పడుతున్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఇప్పటికే జండా పండగకు సర్వం సిద్ధం చేశారు. వర్షం వలన మిగిలిన కార్యాలయాలకు బురదతో ఆటంకం ఏర్పడుతుంది. ఎన్నిఆటంకాలు వచ్చినా స్వతంత్ర పండగలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు.

డిగ్రీ నాలుగో సెమిస్టర్ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలల విద్యార్థుల నాలుగో సెమిస్టర్ ఫలితాలను బ ధవారం విడుదల చేసినట్టు డీన్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్ తెలిపారు. బీఏ, బీబీఏ, బీసీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో మొత్తం 6,823 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, ఇందులో 3,129 మంది ఉత్తీర్ణులై 45.86 శాతం ఫలితాలు వచ్చినట్టు చెప్పారు. పరీక్షా ఫలితాలపై ఎలాంటి సందేహాలు ఉన్నా 15 రోజుల్లోగా నిర్దేశించిన ఫీజు చెల్లించి పునః మూల్యాంకానికి దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

మాజీ కేంద్రమంత్రిని కలిసిన ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజును శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. విజయనగరంలోని అశోక్ గజపతి రాజు నివాసానికి బుధవారం ఎమ్మెల్యే శంకర్ చేరుకుని ఆయనకు పుష్ప గుచ్చం అందజేసి సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజకీయ పరిస్థితులు, ఇతర అంశాలపై ఇరువురు కూలంకషంగా చర్చించారు.

యోగా డిప్లమో కోర్సులో ప్రవేశానికి
దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో 6 నెలల వ్యవధి గల యోగా డిప్లమో కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 31వ తేదీలోగా ఎలాంటి రుసుం లేకుండా వర్సిటీకి దరఖాస్తు చేయొచ్చన్నారు. రూ.500 అపరాధ రుసుంతో సెప్టెంబరు 9వ తేదీలోగా దరఖాస్తులు స్వీకరి స్తామన్నారు. ఈ కోర్సు ఫీజు రూ.5 వేలు కాగా, ఇతర కోర్సులు చదువు తున్న విద్యార్థులకు ఫీజులో 30 శాతం రాయితీ ఇవ్వనున్నట్టు చెప్పారు. వర్సిటీ వెబ్సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ బీఆర్ఏయూ డాట్ ఈడీయూ డాట్ ఇన్ నుంచి దరఖాస్తును డౌన్లోడ్ చేసుకుని, వర్సిటీ రిజిస్ట్రార్ పేరిట 200 ఆన్లైన్లో చెల్లించిన ఫీజు రసీదు, పదో తరగతి, డిగ్రీ తదితర సర్టిఫికేట్లు, కుల, ఆధార్ ధృవీకరణపత్రాల జిరాక్స్ కాపీలను జతచేసి వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

ట్రిపుల్ ఐటీలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఆర్జీయూకేటీ, శ్రీకాకుళం క్యాంపస్లో హర్ ఘర్ తిరంగా కార్య క్రమాన్ని బుధవారం నిర్వ హించారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు జాతీయ జెండాలను చేతపట్టుకుని జయహో భారత్ అంటూ నినాదాలతో ర్యాలీ తీశారు. క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కేవీజీడీ బాలాజీ, ఏవో ముని రామకృష్ణ, డీన్ కొర్ల మోహనకృష్ణ చౌదరి, గేదెల రవి, ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త డాక్టర్ పెద్దింటి ముకుందరావు, పీవోలు వి.సింహాచలం, జి.ఈశ్వరరావు, బి.శ్రీధర్, ఆర్.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో హౌసింగ్ లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలి
హౌసింగ్ శాఖ అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే అశోక్

విశాలాంధ్ర - కవిటి : అర్హులైన లబ్ధిదారుల హౌసింగ్ జాబితా గ్రామస్థాయిలో సిద్ధం చేయాలని ఇచ్చాపురం నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ హౌసింగ్ శాఖ అధికారులకు సూచించారు. ఈ మేరకు ఎమ్మెల్యే అశోక్ క్యాంప్ కార్యాలయం రామయ్యపుట్టుగలో హౌసింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ 2014 వ సంవత్సరము నుండి 2019వ సంవత్సరం వరకు ఈ 5 సంవత్సరాలలో ఎన్టీఆర్ గృహ స్కీం కింద పూర్తి చేసిన లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులు ఎందుకు జరగలేదని అధికారులకు ప్రశ్నించారు. గత ప్రభుత్వం హయాంలో లబ్ధిదారుల ఖాతాలో ఒక్క రూపాయి వేసి చేతులు దులుపుకున్నారని తరువాత నగదు జమ చేయలేదని హౌసింగ్ లబ్ధిదారుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పూర్తి వివరాలతో సమాచారాన్ని తనకు అందజేయాలని కోరారు.గ్రామస్థాయిలో తమకూటమి నేతల సహకారంతో ఒక్క రూపాయి జమైన లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసి తనకు అందించాలని సూచించారు. గ్రామస్థాయిలో కూటమి నేతలను సమన్వయం చేసుకుంటే లక్ష్యాన్ని చేరుకోవచ్చని అధికారులకు సూచించారు. మంజూరైన గృహాలు ఏ స్థాయి వరకు తీసుకువెళ్లారో పరిశీలించి వారికి బిల్లులు చెల్లించే దానికి అవకాశం ఉంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలంటే, గడువు ముగిసేలోగ ఇల్లు నిర్మాణాలు ఊపొందుకోవాలన్నారు.తక్షణమే పనులు ప్రారంభమవ్వాలని సూచించారు.ఈ విషయాన్ని లబ్ధిదారులందరికీ వివరణాత్మకంగా తెలియచేయాలని ఎమ్మెల్యే అశోక్ అధికారులకు సూచించారు. తెలుగుదేశం నిర్మించి ఇచ్చిన ఇల్లు ఎన్టీఆర్ గృహ పథకంతో లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని,గత ప్రభుత్వం వైయస్సార్ పేరు పెట్టి కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే నిర్మించి, తానేదో అద్భుతాలు చేసినట్టు జగనన్న కాలనీలని పేరు పెట్టుకోవడం మాజీ ముఖ్యమంత్రి రాజకీయ దాహానికి నిదర్శనమని అన్నారు. టిడిపి గతంలో అధికారంలో ఉన్న సమయంలో ఇల్లు నిర్మాణాలు చేపట్టిన 1824 మంది లబ్ధిదారులకు ఇంకా బిల్లులు చెల్లించలేదని హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ నర్సింగరావు, నాలుగు మండలాలు, ఇచ్చాపురం అర్బన్ ఏఈలు శివరామకృష్ణ, అప్పారావు, సాయి, ప్రసాద్, దిలీప్లు పాల్గొన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతిలో అధిక దిగుబడులు
వ్యవసాయ సహాయ సంచాలకులు మధుబాబు

విశాలాంధ్ర - మెలియాపుట్టి : గ్రామాలలో రైతులు మేలైన యాజమాన్య పద్ధతులను ఉపయోగించి అధిక దిగుబడులు సాధించే దశగా ముందడుగు వేయాలని పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు లింగాల వెంకట మధుబాబు అన్నారు. వ్యవసాయధికారి దానకర్ణుడు నేతృత్వంలో మండలంలో గల ముకుందాపురం గ్రామంలో జీఏపి పొలంబడి కార్యక్రమాన్ని బుధవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడి మధుబాబు మాట్లాడుతూ మేలైన యాజమాన్యం పద్ధతులతో రైతులు వరి సాగు చేసే దశగా కృషి చేయాలని ఖర్చులు తగ్గించి అధిక దిగుబడి సాధించే దిశగా క్షేత్రస్థాయిలో రైతులకు తగు సలహాలు సూచనలు చేస్తూ,జి ఏ పి పోలంబడి చేపట్టిన చేపట్టవలసిన అంశాలను తెలియజేస్తూనే ఇక్కడ 14 వారాల పాటు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అవసరానికి మించి రసాయనకి ఎరువులు వినియోగం తగ్గించాలని, పంట కాలంలో సరైన యాజమాన్యం పద్ధతులు పాటించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సేంద్రియ ఎరువులు వాడకం తగ్గుతున్న తరుణంలో సేంద్రీయ ఎరువుల వినియోగం పెంచేదిగా పొలంబడి కార్యక్రమం జరుగుతుందన్నారు. ముఖ్యంగా సేంద్రియ ఎరువుల వినియోగము అధికంగా ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలియజేశారు, రసాయనక అవశేషాలు లేని పంట ఉత్పత్తిని అధిక మొత్తంలో సాధన దిశగా ఇండి గ్యాప్ పొలంబడి కార్యక్రమం జరుగుతుందన్నారు.పొలలలో పక్షిస్థావరాలు, పసుపు పల్లెపు ఎరలు, పొలం గట్ల పైన ఏరా పంటగా బంతి నాటాలన్నారు. ధ్రువీకరణ చేసిన ఉత్పత్తులను ఎఫ్పిఓ ద్వారా కొనుగోలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు మధుబాబు తోపాటు స్థానిక వ్యవసాయ అధికారి దానకర్ణుడు, విఏఏలు ఝాన్సి, పుష్ప, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

లాడ్జిలో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : గత కొద్ది రోజులుగా స్థానిక సూర్య లాడ్జిలో ఉంటున్న విశాఖపట్టణానికి చెందిన దొడ్డి మంగరాజు (47)ను బుధవారం లాడ్జి సిబ్బంది విగతజీవిగా గుర్తించారు. ఉదయం నుండి తలుపుతు తీయకపోవడంతో యజమానికి తెలిపి తలుపులు పగులగొట్టగా అతను ఫ్యాన్కు ఉరివేసుకుని ఉండటాన్ని గమనించారు. యజమాని స్థానిక పోలీసులకు సమాచారం అందివ్వగా సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ధర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు విశాఖపట్టణం అరిలోవ కాలనీకి చెందిన మృతుడు మంగరాజు మద్యానికి బానిసై ఆర్థిక ఇబ్బందులతో కుటుంభాన్ని పోషించుకోలేక, మూడు నెలల క్రితం భువనేశ్వర్లో అతని స్నేహితుడు కమ్మరి జగదీష్ వద్దకు చేరుకుని ఏదైనా పని ఇప్పించమని అభ్యర్ధించాడు. అక్కడ కూడా అతని వ్యసనం కొనసాగడంతో మంగరాజును స్నేహితుడు పంపేసాడు. ఇచ్చాపురం చేరుకుని ఈ నెల 8న సూర్య లాడ్జిలో రూమ్ నెం. 202లో దిగాడు. విషయాన్ని అతని కుటుంభానికి తెలిపిన పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఇన్ఛార్జ్ ఎస్సై లక్ష్మణరావు తెలిపారు.

వ్యక్తి అనుమానస్పద మృతి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఎచ్చెర్లకు సమీపంలోని పాత జాతీయ రహదారిపై ఓ వ్యక్తి అనుమాన స్పద స్థితిలో బుధవారం మృతిచెందాడు. ఎస్ఐ ఎస్. చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం లావేరు మండలం బుడుమూరు కాలనీకి చెందిన కింతలి రమేష్ (43) అనే వ్యక్తి ఎచ్చెర్లకు సమీపంలోని పాత జాతీయ రహదారికి పక్కన పడిఉన్నట్టు అందిన సమాచారం మేరకు పరిశీలించగా.. ఆ వ్యక్తి చ నిపోయినట్టు నిర్ధారించామన్నారు. మృతుని శరీరంపై ఎలాంటి గాయాలు లేవని, మృతికి గల కారణాలు దర్యాప్తులో తేలాల్సిఉందన్నారు. గతంలో వివాహం జరగగా... భార్య నుంచి విడాకులు తీసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

రహదారి నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే యన్ఈఆర్

విశాలాంధ్ర - రణస్థలం : మండలం జెఆర్ పురం ఎన్హెచ్ -16 నుండి తహసిల్దార్ కార్యాలయం మీదుగా వెళ్లే రహదారి నిర్మాణ పనులను ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు తోపాటు .కూటమి నాయకులు డిజిమ్ అనందరావు, ముప్పిడి సురేష్, జగన్నాథ నాయుడు, ప్రభాకర్, భానోజీ నాయుడు ఉన్నారు.

డిగ్రీ స్పెషల్ డ్రైవ్ ఫీజు చెల్లింపు
గడువు పెంపు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలల్లో వార్షిక పరీక్షలు తప్పిన విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ పరీక్షా ఫీజు చెల్లింపునకు గడువు పెంచినట్టు డీన్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్ తెలిపారు. ఈ నెల 21వ తేదీలోగా విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించు కోవచ్చున్నారు.

వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలం కొయ్యరాళ్ల జంక్షన్ (ఫరీద్ పేట) జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన ప్రమాదంలో శ్రీకాకుళం రూరల్ మండలం తండేం వలసకు చెందిన ఎ.కామరాజు గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామరాజు మోటారు బైక్ తో శ్రీకాకుళం వైపు వస్తుండగా.. సర్వీసు రోడ్డు నుంచి ప్రధాన రహదారిపై మళ్లించిన ఓ కారు ఢీకొనడంతో ఈయన గాయపడ్డాడు. గాయపడ్డ ఈయనను శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ మేరకు ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - రణస్థలం : చెట్ల కొమ్మలు తొలగించుట మరియు విద్యుత్ లైన్స్ నిర్వాహణ దృష్ట్యా, తే 16.08.2024 ది శుక్రవారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యా హ్నం 5.00 గంటల వరకు పాతర్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో 11కెవీ మెంటాడ ఫీడర్ పరిధిలో వున్న మెంటాడ, జురుకొవ్వాడ, ఎన్ఈ ఆర్ పురం చీకటి పేట, పోతాయిపేట, కొవ్వాడ, రామచంద్రపురం, గురువైపేట తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయ బడుతుందని, విద్యుత్ వినియోగదారులు గమనించి, విద్యుత్ శాఖకు సహకరించాలని, విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. బయ్యన్నాయుడు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

దేశ ఔనత్యాన్ని కాపాడాలి : ఎమ్మెల్యే బెందాళం అశోక్

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఎన్నో ఉద్యమాలు ప్రాణ త్యాగాలతో సాధ్యమైన స్వాతంత్ర్యం కేవలం నామ మాత్రం కాకుండా ఉండాలంటే భావితరం దేశభక్తితో వ్యవహరించాలని ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. బి.జె.పి యువమోర్చ జిల్లా కార్యదర్శి ధనుష్రంగా ఆధ్వర్యంలో చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని బుధవారం స్థానిక సురంగి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాధం సమక్షంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు ముస్లింలు, ఆంగ్లేయులు ఎన్నో దండయాత్రలు చేసి భారతదేశంలో ప్రజలను బానిసలుగా మార్చి సంపదను కొల్లగొట్టి ధనిక దేశాలుగా చలామణి అవుతున్నా అఖండమైన సంపద భారతదేశ సొంతమని అన్నారు. ప్రపంచ దేశాలకు జ్ఞానాన్ని బోధించి ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు పూర్వ కాలంలో భారతదేశ గడ్డపైనే ఉండగా విదేశీయులు ఇక్కడ విద్యాభ్యాసం చేసి నాగరికత నేర్చుకున్నారని, అటువంటి జ్ఞాన సంపద కల్గిన దేశ కీర్తిని చాటడమే కాక భారతదేశ కీర్తి ఇనుమడించేలా విద్యార్థులు యువత వ్యవహరించడం ద్వారా దేశ ఔనత్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేసారు. అనంతరం పాఠశాల వద్ద నుండి మెయిన్రోడ్డు, దాసన్నపేట కూడలి, రథంవీధి, ఆసుపత్రి రోడ్డుల మీదుగా వివిధ పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి ఇన్ఛార్జి బుద్దాల నిర్మల, జనసేన ఇన్ఛార్జి దాసరిరాజు, కౌన్సిలర్లు ఆశి లీలారాణి, కాళ్ళ దిలీప్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కాళ్ళ ధర్మారావు, నందికి జానకిరావు, 15,16,9 వార్డుల ఇన్ఛార్జ్లు ఎన్.కోటి, నాగరాజ్ పాత్రో,బత్తిన క్రిష్ణయ్య, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్లతో పాటు పలువురు తెలుగుదేశం, బీజేపీ, జనసేన ప్రతినిధులు పాల్గొన్నారు.

టెక్కలిలో హర్ ఘర్ తిరంగా.. అభియాన్ తిరంగా యాత్ర

విశాలాంధ్ర - టెక్కలి : హర్ ఘర్ తిరంగా అభియాన్ తిరంగా యాత్ర టెక్కలిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, విద్యార్థులు జండాలతో పట్టణంలో ర్యాలీ చేపట్టారు. స్థానిక ఇందిరా గాంధీ కోడలి వద్ద మానవహారం నిర్వహించి జై భారత్, వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం టెక్కలి, పాతపట్నం, తిరంగాయాత్ర ఇన్చార్జి ఆన్నెపు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్కలి బిజెపి మండల అధ్యక్షులు గూన మీనా కుమార్, స్టేట్ కిసాన్ మోర్చా ఇరిగేషన్ కో కన్వీనర్ నడుపూరు లక్ష్మీనారాయణ, శ్రీకాకుళం జిల్లా యువ మార్చా అధ్యక్షులు బూరే సరేంద్ర చక్రవర్తి, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు ధూపాన రాజ్ కుమార్ రెడ్డి, టెక్కలి మండల ఉపాధ్యక్షులు జర్జన రాంజీ, హర్ఘర్ తెలంగాణ అభియాన్ తిరంగా యాత్ర బీజేవైఎం ఇంచార్జ్ రాజేంద్ర నాయుడు, బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ మదన్ మోహన్, శ్రీనివాస రావు, ఎస్ వి ఆర్ కె కాలేజ్ ప్రిన్సిపాల్ మోహన్, బిజెపి నాయకులు ఎదురు కామరాజు, ఎస్ వి ఆర్ కె జూనియర్ కళాశాల విద్యార్థులు, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు రక్తదాతలకు ఆహ్వానం
రక్తదానం చేయండి..! ప్రాణదాతలు కండి..!

విశాలాంధ్ర - టెక్కలి : ఎందరో మహనీయులు రక్తం చిందించి, ప్రాణ త్యాగం చేసి మన దేశానికి 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టారు. అటువంటి మహనీయులను స్మరించుకుంటూ, మన వంతుగా ఆపదలో ఉన్న అభాగ్యులకు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచే బాధ్యత మనపై ఎంతైనా ఉంది. అందుకే ప్రతి వ్యక్తి సామాజిక స్పృహతో ముందుకు వచ్చి అభయం యువజన సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఆగస్టు 15,16 తేదీల్లో టెక్కలి జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొనాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు కోరారు. టెక్కలిలో అభాగ్యుల ఆకలి తీర్చేందుకు ఏర్పాటు చేసిన అభయం ఫుడ్ బ్యాంక్ స్థాపించి ఈ ఆగస్టు 15 కి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడో సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు తెలియజేశారు. రక్తదానం చేయాలనుకున్న వాళ్ళు క్రింది నెంబర్ కి ఫోన్ చేసి మీ యొక్క పేరు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 9441116108, 9494587587. సంప్రదించాలన్నారు.

మువ్వల జెండాతో విద్యార్థులు ర్యాలీ

విశాలాంధ్ర - టెక్కలి : అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ టెక్కలి నగర శాఖ ఆధ్వర్యంలో 360 అడుగుల మువ్వల జెండా తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటు వంటి విభాగ్ సంఘటన కార్యదర్శి పెంచలయ్య మాటాడుతూ దేశంలో విద్యార్థిని విద్యార్థులు మరియు సమాజంలో ప్రతి ఒక్కరు కూడా 78వ సంవత్సరం వేడుకలు భాగస్వాములై అందరు సంఘటితంగా ఉండి ఈ దేశం పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరు ఉండాలని మన సాంప్రదాయ పండుగలు మనం ఎలా జరుపుకుంటున్నాము అలాగే స్వతంత్ర దినోత్సవ వేడుకలు కూడా సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు జరుపుకొని మన దేశం యొక్క గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు సాటి చెప్పాలని విద్యార్థిని విద్యార్థులకు మరియు సమాజంలోని వ్యక్తులందరికీ టెక్కలి నగరసేక నుండి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోన్ని మురళి, మదన్, బిఎస్ జేఆర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, అరవింద్, టెక్కలి కన్వీనర్ విశ్వనాథ్, చరణ్ భరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి : విశ్రాంత డీఎస్పీ ప్రసాదరావు

విశాలాంధ్ర - కవిటి : జనసేన పార్టీ గ్రామస్థాయి నుంచి బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నట్లు జనసేన నాయకులు, విశ్రాంత డి.ఎస్.పి ఎస్వివి.ప్రసాద్రావు అన్నారు. ఈ మేరకు బుధవారం జనసేన నాయకులు, విశ్రాంత డి.ఎస్.పి ఎస్వివి.ప్రసాద్ రావు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్ ను ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే విశాఖపట్నంలో జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్ ను జనసేన నాయకులు పోలారావు, తిరుపతి రావు లతో కలిసి విశ్రాంత డిఎస్పి ఎస్వి ప్రసాద్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు కు ఆకర్షితులై జనసేన పార్టీలో చేరినట్లు ప్రసాదరావు తెలిపారు.

ఎమ్మెల్యే అశోక్కు ఘన సత్కారం

విశాలాంధ్ర - కవిటి : మండల కేంద్రమైన కవిటి అగ్నికుల క్షత్రియ కళ్యాణ మండపంలో అగ్నికుల క్షత్రియుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అశోక్కు ఘనంగా సత్క రించారు. ఈ మేరకు బుధవారం ఇచ్చా పురం నియోజకవర్గం శాసన సభ్యులుగా మూడు పర్యాయాలు విజయం సాధించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన శాసన సభ్యులు డాక్టర్ బెందాలం అశోక్ అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోదండ కృష్ణ,మండల అగ్నికుల క్షత్రియ సంఘం నాయకులతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇచ్చాపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జి దాసరి రాజు, ఎన్డీఏ కూటమి నాయకులు, అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

దేశ విభజన రోజు అతి భయానకమైనది : ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర - రణస్థలం : భారత దేశానికి స్వాతంత్రము వచ్చిన ముందురోజు ద్వేషం, హింస మత ప్రతిపదకన విభజించారని ఇది ఎంతో బాధాకరమైన సంఘటన అని ఎచ్చెర్ల శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు వివరించారు. బుధవారం మండలంలో ఉన్న జూని యర్ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులకు ఆ నాటి భయనక విభజన పరిస్థితులను డిస్ప్లే ద్వారా చూపిస్తూ పలు అంశాలు వివరించారు. భారతదేశం ఆగష్టు 14 నాడు విభజన భయానక దినోత్సవన్నీ జరుపు కోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎప్పుడో ప్రకటించారని ఎమ్మెల్యే ఎన్ఈఆర్ ఈ సందర్భంగా వివరించారు. ఈ విభజన వలన ఎంతో మంది ప్రాణాలు పోయాయాని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రము తేవడానికి ఎంతో మంది మహానుభావులు కృషి చేసారని అన్నారు. ఈ సందర్భంగా అందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిదంగా ప్రతీ ఒక్కరూ ఇంటిపై జెండాలు ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసనంద స్వామిజీ, కూటమి నాయకులు జగన్నాధం నాయుడు, డిజిమ్.ఆనందరావు, లంక ప్రభాకర్, భనోజీ నాయుడు. ముప్పిడి సురేష్ తదిరులు ఉన్నారు.

సుడోమోనాస్తో నారును శుద్ధి చేసి నాటితే పంటకు మేలు
ఏవో వెంకట్రావు

విశాలాంధ్ర - జలుమూరు : సుడోమోనోస్ అనే బయోపంగి సైడ్తో నారును శుద్ధిచేసి నాటుకున్నట్లయితే వరి నారు ఆకుల అంచుల్లో కాండం తొలిచే పురుగు గుడ్లు ఉండటం వలన మనం నారుని తుంచి నట్లయితే కాండం తుంచే పురుగు కుల్లు తెగులు రాకుండా నివారించవచ్చు అని సారవకోట వ్యవసాయ అధికారి కే వెంకట్రావు అన్నారు. బుధవారం సారవకోట మండలం వడిన వలస గ్రామంలో జరిగిన పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతోపాటు ఏఈఓ కంటయ్య, విఏఏ మంజులత, ఏపీసిఎన్ ఎఫ్ సిబ్బంది, అభ్యుదయ రైతు రామ్మోహన్ తదితర రైతులు పాల్గొన్నారు.